# సాక్షి బాపట్ల


ఆదివారం । 12 । మే । 2024






## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ముప్పాళ్ల: మండలంలోని కుందురువారి పాలెంలో గల వాసవీ కన్యకాపరమేశ్వరి నగరేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.



## సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 504.80 అడుగుల వద్ద ఉంది. ఎస్‌ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.



## గణపవరంలో భారీ ర్యాలీ

రాజుపాలెం: మండలంలో ప్రచారం ముగింపు సందర్భంగా గణపవరంలో శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

## న్యూస్‌రీల్

### ఎన్నికల కంట్రోలు రూం ఏర్పాటు

బాపట్ల: స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే తక్షణమే టోల్ ఫ్రీ నంబర్లు 08643–297802, 1950లకు ఫోన్ చేయాలని సూచించారు. ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణలో పౌరులంతా భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

### నగదు పంపిణీ చేస్తూ దొరికిన కాంగ్రెస్ కార్యకర్తలు

వేటపాలెం: చీరాల నియోజకవర్గ పరిధిలో ఓటర్లకు నగదు పంపిణీ చేస్తూ నలుగురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం పట్టుబడ్డారు. పోలీసుల వివరాల మేరకు.. వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ విఘ్నేశ్వరకాలనీలో ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్న ఇద్దరి నుంచి రూ.18,600 స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకోన్నారు. చీరాల రూరల్ మండలం ఈపురుపాలెంలో మరో ఇద్దరు ఓటర్లకు నగదు పంపిణీ చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. వీరిపై కేసులు నమోదు చేశారు.

### సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే గుర్తింపు రద్దు

**ఇంటర్ ఆర్‌ఐఓ జీకే జుబేర్**

గుంటూరు ఎడ్యుకేషన్: వేసవి సెలవుల్లో ఇంటర్మీడియెట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు జూనియర్ కళాశాలల గుర్తింపు రద్దు చేస్తామని ఆర్‌ఐఓ జీకే జుబేర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పలు ప్రైవేటు కళాశాలలు విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తూ, మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా తరగతులు నిర్వహిస్తున్న కళాశాలల గుర్తింపు రద్దు చేయడంతో పాటు రూ.5 లక్షల అపరాధ రుసుం విధిస్తామని స్పష్టం చేశారు. ఆదేశాలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### మద్యం నిల్వలు, రవాణాను అరికట్టండి

**సిబ్బందికి ఎస్‌ఈబీ డిప్యూటీ కమిషనర్ ఆదేశం**



తెనాలి రూరల్: ఎన్నికల సందర్భంగా అనధికార మద్యం నిల్వలు, రవాణాను అరికట్టాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో నోడల్ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు సిబ్బందిని ఆదేశించారు. తెనాలి ఎస్‌ఈబీ కార్యాలయాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్నికలు పారదర్శకంగా, మద్య రహితంగా జరిగేలా ఎస్‌ఈబీ సిబ్బంది పర్యవేక్షించాలని తెలిపారు. మద్యం నిల్వ చేసినా, పంపిణీ చేసినా సంబంధిత వ్యక్తులపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎస్‌ఈబీ తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏ.వి.చలం, ఎస్‌ఐ ఎ.పద్మజ ఉన్నారు.

### వైఎస్సార్ వారసుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

**ఏపీ రెడ్డి జేఏసీ గౌరవ అధ్యక్షుడు పాలిమేర వెంకటరెడ్డి**

నరసరావుపేట: డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వారసుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనే విషయం షర్మిల తెలుసుకోవాలని ఏపీ రెడ్డి జేఏసీ గౌరవ అధ్యక్షుడు పాలిమేర వెంకటరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహానేత వైఎస్సార్ మృతితో ఆయన కుటుంబాన్ని ఎంత ఇబ్బందులు పెట్టారో ప్రత్యక్షంగా చూశారని గుర్తు చేశారు. వివేకానందరెడ్డిని చంపింది కూడా ఎవరో షర్మిలకు తెలుసన్నారు. కానీ వాటన్నిటినీ మరిచి కాంగ్రెస్‌తో చేతులు కలిపి ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులయ్యారని విమర్శించారు. జననేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అనరాని మాటలు అంటుంటే తెలుగు ప్రజలు ఓర్చుకోలేరని చెప్పారు. అవినాష్ రెడ్డిపై ఎలాంటి ఆరోపణలు చేస్తున్నారో, ఎలాంటి మాటలు అంటున్నారో ఆలోచించుకోవాలన్నారు. ఆమెకు ఏ ప్యాకేజీ ఇచ్చారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఆమె వైఎస్ కుటుంబానికి వారసురాలు ఎలా అవుతుందని నిలదీశారు. రాజశేఖరరెడ్డి మరణం నుంచి ఆయన వారసుడిగా 15 ఏళ్లు జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల్లోనే ఉన్నారన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రజలు షర్మిలను నమ్మరన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.



మధ్యాహ్నం 12 గంటలకు పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభకు తరలివచ్చిన అశేష జనవాహినిలో ఓ భాగం ( ఇన్‌సెట్) ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్



# మార్మోగిన జగన్నినాదం

- సీఎం వైఎస్ జగన్ చిలకలూరిపేట సభకు పోటెత్తిన జనం
- మేమంతా సిద్ధం అని నినదించిన ప్రజలు
- చంద్రబాబు మోసాల పాలనను వివరించిన సీఎం
- ఐదేళ్ల ప్రజాపాలనలో జరిగిన మేలు గుర్తు చేసిన వైనం
- రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి మనోహర్‌నాయుడు, అనిల్‌ను గెలిపించాలని ప్రజలకు పిలుపు

సాక్షి, నరసరావుపేట: జై జగన్ జై జై జగన్... నినాదాలతో చిలకలూరిపేట పట్టణం మారుమోగింది. చిన్నా, పెద్ద, ఆడా, మగ అనే తేడా లేకుండా గొంతెత్తి నినదించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో శనివారం ఏర్పాటుచేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. జననేత రాకతో చిలకలూరిపేట జనసంద్రమైంది. సీఎం వైఎస్ జగన్ బహిరంగసభ వద్దకు చేరుకోగానే జగన్నినాదంతో ఆ ప్రాంతం మారుమోగింది. సీఎం ప్రసంగిస్తున్నంత సేపు నాయకులు, అభిమానులు ఉత్సాహంగా కనిపించారు. ప్రసంగంలో సీఎం ఇచ్చిన సిద్ధమా.. అనే పిలుపునకు సభికులంతా పిడికిలి బిగించి మేమంతా సిద్ధం అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జగన్ ప్రసంగిస్తున్న సమయంలో గొంతు కలిపి బాబుకు వ్యతిరేకంగా నినదించారు. సీఎం బహిరంగసభలో మంత్రి అంబటి రాంబాబు, ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు మర్రి రాజశేఖర్, చంద్రగిరి ఏసురత్నం, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహర్ నాయుడు, జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ జాన్‌సైదా తదితరులు పాల్గొన్నారు.

**పేదల తలరాతలు మారాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలి**

వలంటీర్లు మరలా ఇంటికే రావాలన్నా... అవ్వాతాతల పెన్షన్ మళ్లీ ఇంటికే రావాలన్నా.. బటన్లు నొక్కిన పథకాల సొమ్ము మళ్లీ నా అక్కచెల్లెమ్మల ఖాతాలకు నేరుగా రావాలన్నా.. పథకాలన్నీ కొనసాగాలన్నా.. లంచాలు, వివక్ష లేని పాలన కొనసాగాలన్నా.. పేదల భవిష్యత్, పేదల తలరాతలు మారాలన్నా.. మన పిల్లల చదువులు, బడులు బాగుపడాలన్నా.. మన వ్యవసాయం, మన ఆసుపత్రులు మెరుగుపడాలన్నా... ఇవన్నీ జరగాలంటే ఫ్యాను గుర్తు మీద రెండు బటన్లు నొక్కాలని వైఎస్ జగన్ కోరారు. ఈ ప్రసంగం సమయంలో ప్రజలు చేతులు పైకెత్తి ఫ్యాన్ గుర్తు చూపుతూ ఉత్సాహంగా మద్దతు పలికారు. ఫ్యాను గుర్తు మీద రెండు బటన్లు నొక్కి 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు ఒక్కటి కూడా తగ్గేందుకే వీలు లేదు. సిద్ధమేనా? అనే పిలుపునకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

**చంద్రబాబు మోసం చేయడానికి వస్తున్నాడు**

రేపు జరిగే కురుక్షేత్ర యుద్ధం కేవలం ఎమ్మెల్యే, ఎంపీలను ఎన్నుకొనే ఎన్నికలు కాదని, మీరు వేసే ఓటు మీ భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని సీఎం జగన్ అన్నారు. ఈ ఎన్నికలలో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు, పొరపాటున చంద్రబాబుకు ఓటువేస్తే పథకాలన్నీ ముగింపేనన్నారు. ఈ 59 నెలల పాలనలో లంచాలు, వివక్షలేని పాలన అందించామని సీఎం జగన్ అన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో మోసాల పుట్ట అని సీఎం పేర్కొన్నారు. 2014లో ఏం చెప్పాడు.. 2014 నుంచి 2019 మధ్య ఎంతటి మోసపూరితమైన పాలన అందించాడో ఒకసారి గుర్తుచేసుకోవాలన్నారు. 2014 మేనిఫెస్టోను చూపించి అందులో రాసిన హామీలు అమలయ్యాయా అని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేయడానికి కొత్త మేనిఫెస్టోతో వస్తున్నాడు గమనించాలని కోరారు.

# అన్నీ మంచి శకునములే..!





ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల జనరంజక పాలన తీరు ఇది. అర్హులైన అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారు ఉన్నతస్థాయికి చేరారు. ఒకటో తేదీకల్లా పింఛన్ సొమ్ము చేతిలో పడటంతో అవ్వాతాతలు నిశ్చింతంగా ఉన్నారు. వలంటీర్లు, సచివాలయాల వ్యవస్థలతో ప్రభుత్వ సేవలు ఇంటి గుమ్మం దగ్గరకు వచ్చాయి. సంక్షేమం పేదల దరి చేరింది. అమ్మ ఒడితో పేదింటి బిడ్డలు చదువుల సరస్వతి ఒడిలో అక్షరాలు దిద్దారు. వైఎస్సార్ చేయూతతో మహిళలకు ఆర్థిక స్వావలంబన లభించింది. వైద్యం పల్లెబాట పట్టింది. ఇచ్చిన హామీల్ని నూరు శాతం అమలు చేసి, ఎన్నికల కదన రంగంలో దూకిన జగనన్నకు సామూహికంగా ఓట్లేసి తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సన్నద్ధం అయ్యారు. పచ్చ పార్టీ అభ్యర్థిని మట్టి కరిపించి పర్చూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యడం బాలాజీని భారీ మెజార్టీతో గెలిపించనున్నారు. – సాక్షి ప్రతినిధి, బాపట్ల



### పర్చూరులో ఫ్యాన్ జెట్ స్పీడ్

- వైఎస్.జగన్ పాలనపై సానుకూలత
- సంక్షేమం, అభివృద్ధి పథకాలతో పేదల సంతృప్తి
- వైఎస్సార్ సీపీకి మద్దతు పలుకుతున్న అన్ని వర్గాలు
- గెలుపు బాటలో యడం బాలాజీ
- టీడీపీకి గడ్డు పరిస్థితి
- అభ్యర్థి ఏలూరి సాంబశివరావుకు అసమ్మతి సెగ
- నేతలు, కార్యకర్తల్లో వ్యతిరేకత

పర్చూరు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా యడం బాలాజీ, టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బరిలో నిలిచారు. వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల ప్రజారంజక పాలన, బాలాజీ వ్యక్తిత్వం, కలుపుగోలుతనం, నేతలు, కార్యకర్తల్ని తక్కువ సమయంలో సమన్వయం చేసుకోవడం వైఎస్సార్ సీపీకి అనుకూలాంశాలు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు కూడా అధికార పార్టీకే మద్దతు పలుకుతున్నాయి. టీడీపీ అభ్యర్థి ఏలూరిపై నేతలు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇప్పటికే కొందరు టీడీపీ సీనియర్ నేతలు ఆయనకు దూరం కావడం పెద్ద అవరోధంగా మారింది.

### బాలాజీ అనుకూలతలు



అధికార పార్టీ అభ్యర్థి యడం బాలాజీ విజయానికి ఐదేళ్ల వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జనరంజకపాలన దోహద పడనుంది. ఆయన కాపు సామాజికవర్గానికి చెందడం అనుకూలించే అంశం. తక్కువ సమయంలో అటు నేతలు, ఇటు కార్యకర్తల్ని సమన్వయం చేసుకున్నారు. మంచితనం, ప్రజలకు మేలు చేసేగుణం ఆయనకు మరింత అనుకూలత. ఇబ్బందుల్లో ఉన్న పేదలకు సాయమందించే మనసున్న వ్యక్తిగా పేరుంది. గతంలో పోటీ చేసిన అభ్యర్థులకంటే మెరుగైన నేతగా పేరు పొందారు. నియోజకవర్గంలో ఇప్పటికే విస్తృతంగా పర్యటించారు. అన్ని వర్గాల్ని కలుపుకొని వెళ్తున్నారు. కార్యకర్తలతోపాటు ప్రజల్ని ఆప్యాయంగా పలకరిస్తారన్న పేరు పొందారు. ఇక వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల జనరంజక పాలన అధికారపార్టీ అభ్యర్థికి మరింతగా కలిసి రానుంది. సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుకున్న ఎస్సీలతో పాటు బీసీ, ఓసీ, మైనారిటీ తదితర వర్గాలు ఈ ఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలుస్తున్నాయి. దీంతో పర్చూరులో ఎడం బాలాజీ విజయం నల్లేరుపై నడక కానుంది.

### ఏలూరికి ప్రతికూలతలు



టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పోటీలో ఉన్నారు.నియోజకవర్గంలో 15 వేలకు పైగా ఉన్న దొంగ ఓట్ల వల్లే గతంలో గెలుపొందారన్న ప్రచారం ఉంది. ప్రజల ఫిర్యాదులతో ఇటీవలే దాదాపు 14 వేల దొంగ ఓట్లను అధికారులు తొలగించారు. పెద్దఎత్తున వస్తున్న ఎన్నారై నిధులతో ఏలూరి సాంబశివరావు గత ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. గుంటూరులో ఎమ్మెల్యేకు చెందిన అగ్రి టెక్ కంపెనీలో పోలీసులు తనిఖీలు నిర్వహించగా ఎన్నారై నిధులతో ఎన్నికల్లో ఓట్ల కొనుగోలు, ఇతర అక్రమాలు జరిగినట్లు ఆధారాలు దొరికాయి. దీంతో ఎమ్మెల్యే ఏలూరితోపాటు ఆయన అనుచరులపైనా కేసులు నమోదు చేశారు. గత ప్రభుత్వంలో దేవరపల్లి దళితుల భూముల్ని ఆక్రమించే ప్రయత్నం చేయడం వివాదంగా మారింది . దీంతో దళితులు ఆయనపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఇక టీడీపీ అభ్యర్థిపై సొంత పార్టీలో తీవ్ర అసంతృప్తి ఉంది. చాలామంది నేతలు, క్యాకర్తలు ఆయన నియంత పోకడల్ని వ్యతిరేకిస్తున్నారు. కొందరు సీనియర్ నేతలు ఇటీవల పార్టీని వీడి అధికారపార్టీలో చేరారు. చాలామంది పార్టీలో ఉన్నా ఈ ఎన్నికల్లో ఏలూరికి వ్యతిరేకంగా పనిచేసే అవకాశముంది. గడిచిన ఐదేళ్లలో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతోపాటు దొంగ ఓట్ల తొలగింపు కూడా కలిసి రానుండటంతో ఇక్కడ అధికార పార్టీ అభ్యర్థి ఎడం బాలాజీ గెలుపు ఖాయంగా మారింది.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్

**జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాషా**

బాపట్ల: జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధమయ్యామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా వెల్లడించారు. స్థానిక కలెక్టరేట్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రకటించారు. పౌరులు స్వేచ్ఛగా ఓటు వేయడం కోసం 120 శాతం పోలింగ్ సిబ్బందిని నియమించామని చెప్పారు. 12న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ యంత్రాలు, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు పంపుతామని తెలిపారు. అభ్యర్థులంతా ప్రచారాలను నిలిపి వేయాలని, ముందస్తు అనుమతి తీసుకుంటే ఇంటింటా ప్రచారానికి నలుగురితో కలిసి అభ్యర్థి వెళ్లవచ్చని సూచించారు. హోర్డింగులు, పార్టీ గుర్తులు, కరపత్రాలతో ప్రచారాలు చేయరాదని చెప్పారు. ఎన్నికల సమయంలో ఎగ్జిట్ పోల్స్ ప్రచురణ, ప్రసారాలు నిషేధమని పేర్కొన్నారు. పోలింగ్ రోజున అభ్యర్థులు కేంద్రాలకు వెళ్లడానికి మూడు వాహనాలు అనుమతిస్తామని, ఒక్కో వాహనంలో ఐదుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు రూ.5.30కోట్ల విలువచేసే మద్యం, బంగారం, వెండి ఆభరణాలు, బహుమతులు, ప్రచార సామగ్రిని సీజ్ చేశామని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన విలువైన ఓటు హక్కును పౌరులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా తెలిపారు. గత ఎన్నికలలో సుమారుగా 86% ఓటింగ్ జరగ్గా, ప్రస్తుతం మరింత పెరగాలన్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం సక్షం యాప్ అమల్లోకి వచ్చిందని, ముందస్తుగా నమోదు చేసుకున్నవారికి వాహనాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్నికలు సమీపించినందున ఈసీ డ్రైడేగా ప్రకటించడంతో మద్యం విక్రయాలను నిలిపి వేశామని కలెక్టర్ తెలిపారు. రెండు వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. లౌడు స్పీకర్లపై తొమ్మిది9 కేసులు, అక్రమ మద్యంపై 14కేసులు, మరో 19 మంది మీద ఎఫ్‌ఐఆర్ నమోదు చేశామని వివరించారు. పోలింగ్ రోజున బల్క్ ఎస్‌ఎంఎస్‌లు పంపినా, ముందస్తు అనుమతి లేకుండా పత్రికలలో ముద్రించడం, టీవీ చానల్స్‌లో ప్రసారాలు చేసినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. 1,030 పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసి కలెక్టరేట్ నుంచి నిఘా ఉంచుతామని పేర్కొన్నారు. సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ యంత్రాల్ని ఒంగోలులోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరుస్తారని వెల్లడించారు.

### అల్లర్లు జరగకుండా ప్రత్యేక చర్యలు -ఎస్పీ వకుల్ జిందాల్

రానున్న 48 గంటలలో జిల్లాలో అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లాలోని పోలీస్ బలగాలే గాకుండా తమిళనాడు రాష్ట్రం నుంచి 250 మంది పోలీసులు వచ్చారన్నారు. జిల్లాలో మొత్తం 913 పోలింగ్ ప్రాంతాలలో 1,510 కేంద్రాలున్నాయని పేర్కొన్నారు. 269 ప్రాంతాల్లో 337 కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించామని, అక్కడ అదనంగా పోలీసు బందోబస్తు నియమించామని వివరించారు. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి ఈవీఎంలు, ఎన్నికల సామగ్రితో వెళ్లే పోలింగ్ సిబ్బందికి సాయుధ బలగాలు ఎస్కార్ట్‌గా వెళ్తాయని ఎస్పీ చెప్పారు. పోలింగ్ తర్వాత ఈవీఎంలు స్ట్రాంగ్ రూంలోకి వెళ్లేంతవరకు అత్యధిక ప్రాధాన్యత కింద ఎస్కార్ట్ ఉంటుందని వెల్లడించారు. పోలింగ్ రోజున పోలీస్ సిబ్బందితోపాటు ఎస్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ, మాజీ సైనికులు కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తారని చెప్పారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో వాహనాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్. సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



**మేదరమెట్ల/అద్దంకి రూరల్:** ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. అద్దంకిలోని కాకానిపాలెంలోని పోలింగ్ బూత్, కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ మేదరమెట్ల, బొడ్డువానిపాలెం పోలింగ్ స్టేషన్లను కొరిశపాడు పోలీసు స్టేషన్ పరిధిలోని రావినూతల, పమిడిపాడు పోలింగ్ స్టేషన్లను శనివారం ఎస్పీ పోలీసు సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం బాపట్ల జిల్లాలో 1510 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో 269 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామన్నారు. ఎన్నికలను సజావుగా నిర్వహించిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు రవాణా చేసే సమయంలో ఎవరైనా గొడవలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం సాయంత్రం 6 నుంచి రానున్న 48 గంటల పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల పరిధిలో ఓటు హక్కును వినియోగించుకునే వారు మాత్రమే ఉండాలన్నారు. ఐదుగురికి మించి కలసి తిరగకూడదని, ఎన్నికలను సజావుగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ వెంట చీరాల డీఎస్పీ బీ.ప్రసాదరావు, సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్ఐలు శివయ్య, చంద్రశేఖర్, పీ.కృష్ణయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### బ్రాహ్మణ ద్రోహి చంద్రబాబు

రాష్ట్ర దేవదాయ శాఖ సలహాదారుడు శ్రీకాంత్



**అద్దంకి రూరల్:** బ్రాహ్మణులను రాజకీయ, ఆర్థిక నిట్టనిలువుగా తొక్కిన ద్రోహి చంద్రబాబునాయుడని రాష్ట్ర దేవదాయ శాఖ సలహాదారు జ్వాలాపురపు శ్రీకాంత్ అన్నారు. శనివారం రాత్రి పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీకి మద్దతు తెలుపుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం నుంచి కరణీకాలను తొలగించి బ్రాహ్మణ జాతిని అణగదొక్కారన్నారు. చంద్రబాబు తమ జాతికి రాజకీయ పరంగా ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేవాలయాల్లో అర్చకులకు వంశపారపర్య హక్కులు కల్పించడంతోపాటు రాజకీయంగా ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఎన్నో పదవులు, కీలక బాధ్యతలు ఇచ్చారన్నారు. బ్రాహ్మణులకు ప్రత్యేక స్థానం కల్పించిన జగనన్నకు బ్రాహ్మణులంతా అండగా ఉంటారన్నారు. అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిగా పానెం చిన హనిమిరెడ్డికి, పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పుట్టంరాజు సీతారామయ్య, జిల్లా బ్రాహ్మణ సంఘ నాయకులు హనుమంతరావు, నాగరాజు పాల్గొన్నారు.

# చీరాలలో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించాలి

- ఓటేసి గెలిపించండి.మీకు తోడుగా ఉంటా
- చివరిరోజున ఇంటింటా ప్రచార హోరు
- పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కరణం వెంకటేష్, నందిగం సురేష్



ఈపురుపాలెంలో ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్

**చీరాల:** ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై మీ ఓటుతో చీరాలలో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించాలని చీరాల వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగింపును ఈపురుపాలెంలో బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భారీ ఎత్తున ప్రజలు ఇద్దరు అభ్యర్థులకు నీరాజనాలు పలికారు. చేనేతలు అధికంగా ఉండే ఈపురుపాలెంలో వైఎస్సార్ సీపీకి అండగా నిలబడ్డారు. ముందుగా ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. విశ్వసనీయతకు మారుపేరు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన చెప్పారంటే చేస్తారనే నమ్మకం ప్రజలలో బలంగా ఉందన్నారు. వైఎస్సార్‌సీపీకి పట్టం కడితే సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు నిరంతరం అందుతాయన్నారు. చీరాల్లో ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను గెలిపిస్తే మోడల్ చీరాలగా తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ప్రజలలో వస్తున్న ఆదరణ చూడలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలను చేస్తున్నాయన్నారు.

**చీరాలలో జెండా పాతేస్తాం :** ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ మాటతప్పని, మడమ తిప్పని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చారన్నారు. పార్టీలకు అతీతంగా ఐదేళ్ల పథకాలను అమలు చేసి సుపరిపాలన అందించారన్నారు. ఏ ప్రభుత్వ హయాంలో మంచి జరిగిందో ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చిందని, రాష్ట్రంలో స్వర్ణయుగ సుపరిపాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ప్రజలలో వస్తున్న ఆదరణ చూడలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలను చేస్తున్నాయన్నారు. చీరాల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి జగనన్నకు బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా కరణం వెంకటేష్‌ను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, గోలి ఆనందరావు, బిట్రా శ్రీనివాసరావు, పాలపర్తి నాగేశ్వరరావు, దామర్ల శ్రీకృష్ణ, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా అండగా ఉంటా



కారంచేడులో మహిళలతో మాటామంతీలో అసెంబ్లీ అభ్యర్థి బాలాజీ

- కారంచేడు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతా
- రోడ్‌షోలో పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ



కారంచేడులో అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న రోడ్‌షో

**కారంచేడు:** మీ బిడ్డగా నన్ను ఆదరించడండి.. మీకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రమైన కారంచేడులో ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజున పెద్ద ఎత్తున రోడ్‌షో నిర్వహించారు. చీరాల నుంచి కారంచేడుకు చేరుకున్న బాలాజీని స్థానిక నాయకుల ఆధ్వర్యంలో పూలవర్షంతో అంబేద్కర్ నగర్ కాలనీ వద్ద ఘన స్వాగతం పలికారు. షెడ్యూల్ ప్రకారం కారంచేడులో ఒక గంట మాత్రమే రోడ్‌షో నిర్వహించాల్సి ఉండగా ఆయన రోడ్‌షోను పూర్తి చేసుకునే సరికి మూడు గంటల సమయం పట్టింది. అంబేద్కర్ కాలనీలో పూల వర్షం కురిపించారు. అక్కడ నుంచి ఎస్టీ కాలనీ, పాత మాలపల్లె, మాదిగపల్లె, ముస్లీ కాలనీ, చెరువుకట్ట, ఉప్పరపాలెం, మాస్కో బజారు, పుట్టాయిపాలెం, చినవంతెన సెంటర్, ఎస్‌బీఐ సెంటర్ మీదగా కాలువ సెంటర్‌కు చేరుకున్నారు. దారి పొడవునా మహిళలు పూలు చల్లడమే కాకుండా హారతులతో ఘన స్వాగతం పలికారు. కాబోయే ఎమ్మెల్యే బాలాజీ అన్నా.. అంటూ నినాదాలు చేశారు. యువకులు, రైతులు దారి పొడవునా ట్రాక్టర్లతో విన్యాసాలు చేశారు. చర్చిలు, మసీదులు, ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**కారంచేడు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతా :** సంపన్నుల గ్రామంగా పేరొందిన కారంచేడు గ్రామంలో ప్రధానంగా తాగునీటి సమస్య ఉంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు అభ్యర్థి యడం బాలాజీ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి వచ్చేది మన జగనన్న ప్రభుత్వమేనని, స్థానికంగా నేను కూడా ఎమ్మెల్యే గెలిపొందిన వెంటనే ఈ సమస్యను ప్రభుత్వ పెద్దలతో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేద్దామన్నారు. వీటితో పాటు అంతర్గత రహదారులు, రైతులు పొలాలకు వెళ్లే డొంక రోడ్లు, డ్రైనేజీలను కూడా నిర్మాణాలు చేపడతామన్నారు. దీంతో అక్కడ ఉన్న మహిళలు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, యార్లగడ్డ పాపారావు, నూతలపాటి జోనేష్, దుడ్డు మోషే, సుధాకర్, షేక్ మీరయ్య, జాగర్లమూడి సందీప్, జాగర్లమూడి చౌదరిబాబు, జాగర్లమూడి శివరామకృష్ణ, చాగంటి వాసు, పులి గంగారాజు, గర్నెపూడి ప్రసాద్, వెంపరాల సుబ్బారాయుడు, సుధాకర్, సదాశివరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవాన్ని పెంచిన సీఎం



చివరి రోజు ఎన్నికల ప్రచారం లో ప్రజలకు అభివాదం చేస్తున్న డాక్టర్ గణేష్

- జగనన్న ను ముఖ్యమంత్రిగా చేసుకోవటానికి ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలి
- రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

**చెరుకుపల్లి:** రాష్ట్రంలో పేదల ఆత్మగౌరవాన్ని పెంచి కాపాడి ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని, అలాంటి మంచి వ్యక్తిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి అందరం సిద్ధం కావాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రచారం చివరిరోజు గుళ్ళపల్లి, చెరుకుపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. సుమారు వెయ్యి ద్విచక్ర వాహనాలతో నిర్వహించిన మెగా రోడ్ షోతో జాతీయ రహదారిపై కిక్కిరిసిపోయి జనజాతరను తలపించింది. ఈ సందర్భంగా సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ గడిచిన 59నెలల్లో జగనన్న పాలనలో ప్రతి గ్రామంలో అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ లంచాలకు తావు లేకుండా నేరుగా ప్రజలకే అందించారన్నారు. అదే తరహాలో పేద ప్రజలకు మరింత మంచి చేయాలని సాధ్యమయ్యే హామీలతో జగనన్న 2024 ఎన్నికల మేనిఫెస్టో ప్రజల ముందు ఉంచారన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పెత్తందార్లతో పోటీ పడుతుంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పేదలకు సంక్షేమాన్ని దూరం చేసేందుకు కుటిల రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు, జగనన్న సంక్షేమ పథకాలు పేదలందరికీ అందాలంటే అందరు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా నందిగాం సురేష్ ను గెలిపించాలని కోరారు. ఎన్నిక రోజు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంగా ప్రతి ఒక్కరినీ వదలకుండా పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చి ఓటు వేయించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, గాదే మధుసూదన రెడ్డి, ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, చెన్ను కోటేశ్వరరావు, ఫారూక్, చీరాల వెంకటేశ్వరరెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### జగన్ ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరు

- ముగ్గురు మోసగాళ్లకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారు
- కుప్పంలో చంద్రబాబును ప్రజలు తిరస్కరించబోతున్నారు
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి



**యర్రంవారిపాలెం (కారంచేడు):** రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభంజనాన్ని ఎవరూ ఆపలేరట, అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని అడ్డుకోవడం ఎవరివల్లా కాదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మండలంలోని యర్రంవారిపాలెం గ్రామానికి వచ్చిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని, కుప్పంలో చంద్రబాబుకు ప్రజలు ఓటుతో సమాధానం చెప్పేందుకు సిద్ధమయ్యారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు మహిళలు, యువతీ యువకులు మళ్లీ జగనన్న పాలనపై ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారన్నారు.

**ముగ్గురు మోసగాళ్లు ఏకమయ్యారు :** జగన్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే ఓర్వలేని ముగ్గురు మోసగాళ్లు ఏకమయ్యారన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఏమి చేయలేని చంద్రబాబు, ఆయన మోసాలకు వంత పాడుతున్న పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ప్రజలు ముగ్గురు మోసగాళ్లను చూసి చీదరించుకుంటున్నారని, వాళ్లమాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో వాళ్లులేరన్నారు.

**ముస్లింలను మోసం చేసిన కూటమి :** గతంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ రిజర్వేషన్లు సైతం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగిస్తామని ప్రకటించడం కుల, మతాలను రెచ్చగొట్టే ప్రకటనలు చెయ్యడం వారికే చెల్లిందన్నారు. సమావేశంలో యర్రం లక్ష్మారెడ్డి, ఈవూరి శ్రీనివాసరెడ్డి, భవనం వెంకటేశ్వరరెడ్డి, పోలూరి శివారెడ్డి, గుదిబండి అంజిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ దండా చౌదరిబాబు, దేవగిరి వెంకటేశ్వరెడ్డి, గోగినేని బుల్లెబ్బాయి, కోట శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ మేనిఫెస్టో చెల్లని చెక్కులాంటిది

మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు

**చీరాల:** టీడీపీ కూటమి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో చెల్లని చెక్కు లాంటిదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చీరాల వచ్చిన ఆయన స్థానిక దళిత సంఘాలు, వైఎస్సార్ సీపీ నేతలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల బతుకులు బాగుపడాలన్నా, ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా వైఎస్సార్‌సీపీని ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో అందరికి సుపరిపాలన అందాలంటే మళ్లీ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కూటమితో జతకట్టిన చంద్రబాబు ఓ చెల్లని చెక్కులాంటి అమలుకు సాధ్యం కాని మేనిఫెస్టోను చూపిస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలో వైఎస్సార్‌సీపీ పథకాలకు అయ్యే ఖర్చు కంటే ఎక్కువ ఖర్చు చూపించారన్నారు. టీడీపీ మేనిఫెస్టో వల్ల రాష్ట్రం శ్రీలంకలా మారదా అని ప్రశ్నించారు.

# బంగారు బాపట్లగా తీర్చిదిద్దుకుందాం



బాపట్ల పట్టణంలో ప్రచారంలో ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి

**బాపట్ల:** బంగారు బాపట్లను తీర్చిదిద్దుకునేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల ముగింపు సందర్భంగా శనివారం బాపట్ల పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రదర్శన చేపట్టారు. కోన నివాసం నుంచి కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ బాపట్ల కేంద్రంగా జిల్లా ఇవ్వటం ఈప్రాంతాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. బాపట్లకు మెడికల్ కళాశాల తీసుకురావడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మీ ఇంట్లో మంచి జరిగిందంటేనే ఓటు వేయాలంటూ చెప్పిన గొప్పవ్యక్తి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనన్నారు. పట్టణంలో శాశ్వత మంచినీటి సమస్యను పరిష్కారానకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని, జగన్ మోహన్‌రెడ్డి పాలన చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి సతీమణి రమాదేవి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, చేజర్ల నారాయణరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య, నర్రావుల వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# ఓట్ల పండుగకు చార్జీల మోత

- బస్సుల్లో సీట్లు ఫుల్
- చార్జీలు పెంచిన ప్రైవేటు ఆపరేటర్లు
- ఎన్నికల నేపథ్యంలో ఆర్టీసీ ముందస్తు బస్సుల ఏర్పాటు

**చీరాల అర్బన్:** ఓట్ల పండుగలో సొంత ఊరికి వచ్చి ఓటు వేయాలంటే అవస్థలు తప్పడం లేదు. బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. రైళ్లలో రిజర్వేషన్లు ఖాళీల్లేవు. ప్రైవేటు ట్రావెల్స్‌కు వద్దామంటే ధర రెండింతలు పెంచేశారు. హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు ఏం చేయాలో తెలియక మథనపడుతున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయాలని ఉన్నా రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ నుంచి వచ్చేందుకు ఎంత ప్రయత్నించినా గమ్య స్థానాలకు చేరడం కష్టంగా ఉంది.

**చీరాల నియోజకవర్గానికి రానున్న 10 వేల మంది ఓటర్లు**

సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు చీరాలకు చెందిన సుమారు 10 వేల మంది ఓటర్లు హైదరాబాద్, విజయవాడ, చెన్నై, విశాఖపట్నం ప్రాంతాల నుంచి రానున్నట్లు సమాచారం. చీరాల, వేటపాలెం మండలాలకు చెందిన ఎక్కువ మంది ఓటర్లు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగ, విద్య, వ్యాపార రీత్యా స్థిరపడ్డారు. ఓటు మాత్రం నియోజకవర్గంలో ఉండడంతో అవస్థలు పడుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్ని నడుపుతోంది. 9వ తేదీ రాత్రి హైదరాబాద్ నుంచి చీరాలకు రోజువారీ సర్వీసులతో పాటు అదనంగా మరో ఐదు సర్వీసుల్ని అధికారులు నడుపుతున్నారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. 13వ తేదీ తిరుగు ప్రయాణంలోనూ ఇబ్బందులు పడకుండా ప్రస్తుతం రోజువారీ సర్వీసులతో పాటు మరో ఐదు బస్సుల్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రద్దీని బట్టి అదనంగా బస్సుల్ని నడుపుతామని డిపో మేనేజర్ తెలిపారు.

**ప్రయాణికులపై ధరల ప్రై'వేటు'**

సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లకు తిరుగు ప్రయాణం చుక్కలు చూపిస్తోంది. టికెట్లు రిజర్వేషన్లు చేయించుకునేందుకు వెళితే సీట్లు అన్ని ఫుల్ అయ్యాయి. ఎన్నికల సమయాన్ని



అదనుగా చేసుకుని ప్రైవేటు ట్రావెల్స్ ఆపరేటర్లు ధరల్ని అమాంతం పెంచేశారు. మామూలు రోజుల్లో హైదరాబాద్ నుంచి చీరాలకు ఏసీ స్లీపర్ రూ.1100 వరకు ఉంటే ఇప్పుడు రూ.2200కు పెంచేశారు. అయితే, ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్ని సాధారణ టికెట్‌తోనే నడుపుతోంది.

## వలస ఓటర్లపైనే ప్రత్యేక దృష్టి

చీరాల నియోజకవర్గంలో స్థానికులై ఉండి దూరప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న వారిపై రాజకీయ పార్టీలు కూడా ప్రత్యేక దృష్టి సారించాయి. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రసన్నం చేసుకుంటున్నారు. మరికొందరైతే ప్రయాణానికి అన్ని ఏర్పాట్లు చేస్తామంటూ భరోసా ఇస్తున్నట్లు సమాచారం. ఎక్కువ మంది ఉన్నట్లయితే ప్రత్యేక రవాణా సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తామని చెబుతున్నట్లు సమాచారం.

## ప్రత్యేక బస్సులు ఏర్పాటు

ఎన్నికల నేపథ్యంలో దూర ప్రాంతాల నుంచి వచ్చే ఓటర్లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశాం. రోజువారీ సర్వీసులతో పాటుగా అదనంగా మరో ఐదు బస్సుల్ని 9వ తేదీ హైదరాబాద్ నుంచి, 13న చీరాల నుంచి హైదరాబాద్‌కు ఏర్పాటు చేశాం. ప్రయాణికుల రద్దీని బట్టి అదనంగా నడుపుతాం. ఓటర్లు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– జె.శ్యామల, డిపో మేనేజర్, చీరాల

## ఓటర్లకు టీడీపీ ఎర

**బల్లికురవ:** టీడీపీ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి నగదుతోపాటు మహిళలకు చీరెల పంపిణీ కూడా చేపట్టారు. బల్లికురవ గ్రామ పంచాయతీ సర్పంచ్ పందిరి అంజిబాబు ఎస్సీ కాలనీలో ఇంటింటా తిరుగుతూ చీరెలు, డబ్బు పంపిణీ చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గుర్తును చూపిస్తూ ప్రలోభ పెడుతున్నారు. ఇదే తంతును మండలంలో మిగిలిన గ్రామాల్లో కూడా కొనసాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి నుంచి తాయిలాలు పంచుతున్నా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు చూసీ చూడనట్లే వ్యవహరిస్తున్నారు.



బల్లికురవలో మహిళకు కవర్ అందజేస్తూ గుర్తు చూపిస్తున్న సర్పంచ్ అంజిబాబు



గుళ్లపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న రేపల్లె అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గణేష్, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి



అమృతలూరు మండలంలోని ఇంటూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న వేమూరు అసెంబ్లీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు

ప్రచార పర్వం



కారంచేడులో జరిగిన రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న పర్చూరు అసెంబ్లీ అభ్యరి బాలాజీ



బాపట్ల పట్టణంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి



ఈపురుపాలెంలో ప్రచారం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్, ఎంపీ అభ్యర్థి నందిగం



అద్దంకిలో అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి ప్రచారం

సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. 48 గంటల ముందు ప్రచారాలు నిలిపివేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలతో మైకులు మూగబోయాయి. ప్రచార వాహనాలు ఆగిపోయాయి. ఆఖరు రోజు వైఎస్సార్ సీపీ అభ్యర్థులు విస్తృత ప్రచారం చేశారు. అద్దంకిలో చిన హనిమిరెడ్డి, పర్చూరులో బాలాజీ, రేపల్లెలో గణేష్, వేమూరులో అశోక్, బాపట్లలో రఘుపతి, చీరాలలో వెంకటేష్ ఉత్సాహంగా ర్యాలీలు నిర్వహించారు. జగనన్న సంక్షేమం అండతో, ప్రజల నుంచి వస్తున్న ఆదరణతో విజయం ఖాయమన్న ధీమాతో సాయంత్రం ప్రచార పర్వాన్ని ముగించారు.


# రేపల్లెలో ఫ్యాన్ జెట్ స్పీడ్

- వై.ఎస్.జగన్ పాలనపై సానుకూలత
- సంక్షేమ పథకాలతో పేదల సంతృప్తి
- వైఎస్సార్ సీపీకి మద్దతు పలుకుతున్న అన్ని వర్గాలు
- గెలుపు బాటలో ఈవూరి గణేష్
- టీడీపీకి అసంతృప్తి సెగలు
- సొంత సామాజికవర్గంలో చీలిక
- నేతలు, కార్యకర్తల్లో వ్యతిరేకత

ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల జనరంజక పాలన తీరు ఇది. అర్హులైన అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారు ఉన్నతస్థాయికి చేరారు. ఒకటో తేదీకల్లా పింఛన్ సొమ్ము చేతిలో పడటంతో అవ్వాతాతలు నిశ్చింతంగా ఉన్నారు. వలంటీర్లు, సచివాలయాల వ్యవస్థలతో ప్రభుత్వ సేవలు ఇంటి గుమ్మం దగ్గరకు వచ్చాయి. సంక్షేమం పేదల దరి చేరింది. అమ్మ ఒడితో పేదింటి బిడ్డలు చదువుల సరస్వతి ఒడిలో అక్షరాలు దిద్దారు. వైఎస్సార్ చేయూతతో మహిళలకు ఆర్థిక స్వావలంబన లభించింది. వైద్యం పల్లెబాట పట్టింది. ఇచ్చిన హామీల్ని నూరు శాతం అమలు చేసి, ఎన్నికల కదన రంగంలో దూకిన జగనన్నకు సామూహికంగా ఓట్లేసి తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సన్నద్ధం అయ్యారు. పచ్చ పార్టీ అభ్యర్థిని మట్టి కరిపించి రేపల్లెలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈవూరి గణేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించనున్నారు.


– సాక్షి ప్రతినిధి, బాపట్ల

రేపల్లె నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా ఈవూరి గణేష్, టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ బరిలో నిలిచారు. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల ప్రజారంజక పాలన, ఈవూరి గణేష్ మంచితనం, డాక్టర్‌గా సేవలందించడం, నేతలు, కార్యకర్తల్ని తక్కువ సమయంలో కలుపుకొని పోవడం పార్టీకి అనుకూలాంశాలు. దానికి తోడు రాజ్యసభ సభ్యుడు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణ అన్నీ తానై ఎన్నికలను నడిపించడం ఈవూరికి కలిసి వచ్చిన అంశం. ఈ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ వర్గాలు అధికార పార్టీకి మద్దతు పలుకుతున్నాయి. టీడీపీ అభ్యర్థిపై నేతలు, కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఉండటం ఆయనకు ప్రతికూలాంశాలు.



రేపల్లె మ్యాప్

## ఈవూరి గణేష్‌కు అనుకూలతలు



రేపల్లె అధికారపార్టీ అభ్యర్థి ఈవూరి గణేష్ విజయానికి ఐదేళ్ల వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన దోహద పడనుంది. గౌడ సామాజికవర్గానికి చెందిన ఈవూరి గణేష్ అభ్యర్థి కావడం అనుకూలించే అంశం. తల్లి ఈవూరు సీతారావమ్మ(మాజీ మంత్రి, మూడుసార్లు ఎమ్మెల్యే), తండ్రి ఈవూరు సుబ్బారావు (రెండుసార్లు ఎమ్మెల్యే) రాజకీయ నేపథ్యం గణేష్‌కు కలిసి వచ్చే అంశం. తక్కువ సమయంలో అటు నేతలు, ఇటు కార్యకర్తల్ని కలుపుకొని సమన్వయం చేసుకున్నారు. మంచితనం, డాక్టర్‌గా సేవలందించడం, ప్రజలకు మేలు చేసేగుణం ఆయనకు మరింత అనుకూలత. గతంలో పోటీచేసిన అభ్యర్థులకంటే మెరుగైన అభ్యర్థిగా పేరు పొందారు. నియోజకవర్గంలో ఇప్పటికే విస్తృతంగా పర్యటించారు. అన్నివర్గాలను కలుపుకొని వెళుతున్నారు. రాజ్యసభ సభ్యుడు, పార్టీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణారావు ఇదే నియోజకవర్గానికి చెందినవారు. బలమైన వర్గం ఉన్న మోపిదేవి అన్నీ తానై ఎన్నికల్ని నడిపించడం ఈవూరికి కలిసి రానుంది. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందుకున్న ఎస్సీలతోపాటు బీసీ, ఓసీ, మైనారిటీ తదితర వర్గాలు ఈ ఎన్నికల్లో అధికారపార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలుస్తున్నారు. దీంతో రేపల్లెలో ఈవూరి గణేష్ విజయపతాకం ఎగురవేయనున్నారు.

## టీడీపీ అభ్యర్థికి ప్రతికూలతలు



టీడీపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ వరుసగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందినా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదు. గత ఐదు సంవత్సరాల నుంచి కేవలం సామాజిక వర్గాల కార్యక్రమాలకు (ప్రైవేటు ఫంక్షన్‌లకు) హాజరవ్వటం మినహా ఆయన నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో లేరు. కేవలం హైదరాబాద్ తో పాటు ఎక్కువ సమయం ఇతర ప్రాంతాలలోనే గడుపుతున్నారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలకు సైతం హాజరుకాకుండా ద్వితీయశ్రేణి నాయకులమీద వదిలేశారన్న అసంతృప్తి కేడర్‌లో ఉంది. నియోజకవర్గానికి చుట్టపు చూపుగా మూడు నెలలకొకసారి వచ్చి వెళుతుండటంతో ఆయనపై సొంత పార్టీలో తీవ్ర అసంతృప్తి ఉంది. దీంతో ఇక్కడ వైఎస్సార్ సీపీ అభ్యర్థి ఈవూరి గణేష్ విజయకేతనం ఎగురవేయనున్నారు.

# ముస్లింలకు రిజర్వేషన్లు వైఎస్సార్ వరం

- ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలి
- ఆత్మీయ సమావేశంలో పీస్ మెసేజ్ ఫౌండేషన్ నిర్వాహకుడు, ముస్లిం ప్రవక్త బ్రదర్ సిరాజ్



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న సిరాజ్

**చీరాల రూరల్:** ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు అందించి అక్కున చేర్చుకున్న ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డికే దక్కిందని పీస్ మెసేజ్ ఫౌండేషన్ నిర్వాహకులు, ముస్లిం ప్రవక్త బ్రదర్ సిరాజ్ అన్నారు. మళ్లీ ఆయన కుమారుడు సీఎం వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి ముస్లింల పక్షాన నిలబడ్డారని తెలిపారు. స్థానిక పద్మశాలీయ బహుత్తమ కల్యాణ మండపంలో శనివారం ముస్లింల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బ్రదర్ సిరాజ్ మాట్లాడుతూ దేశంలో ముస్లిం వెనుకబాటు తనాన్ని గుర్తుచేసుకుని ఓటు విలువను తెలుసుకుని వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. మన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దూసుకుపోయేలా చేసిన సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని తెలిపారు. చీరాలలో డైనమిక్, యంగ్ లీడర్ కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా అత్యధిక ఓట్ల తేడాతో గెలిపించుకోవాలని కోరారు. చీరాల అభివృద్ధి చెంది ప్రశాంతంగా ఉందంటే ఆ ఘనత వెంకటేష్ తండ్రి ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తిదని గుర్తు చేశారు. ఆయన అడుగు జాడలలో నడుస్తున్న వెంకటేష్ కూడా పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన పేర్కొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు ప్రభుత్వాన్ని నెలకొల్పి వైఎస్సార్ అందించిన నాలుగు శాతం రిజర్వేషన్లను తొలగిస్తామని బహిరంగ సభల్లో చెబుతున్నారని, వారికి ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. సమావేశంలో అబ్దుల్లా, సలీం, అల్లాబక్షు, జిలాని, పేరాల జిలాని, అక్బర్, ముగ్దుం బాషా, సంధాని, కాలేషా, ఆలీ, కొత్తపేట బాషా, షేక్‌సుభాని, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు షేక్ కబీర్, పట్టణ ముస్లిం సోదరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు వద్దనుకున్నట్టే

- చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు
- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- ఈ ఎన్నికల్లో ఎన్డీ కూటమి ఓటమే లక్ష్యం
- కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, పక్కన హఫీజ్‌ఖాన్

**సత్తెనపల్లి:** ఎన్డీఏ కూటమికి ఓటు వేస్తే దివంగత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి ముస్లింలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్లను వద్దనుకున్నట్లేనని, ముస్లిం సమాజం అర్థం చేసుకోవాలని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు విజ్ఞప్తి చేశారు . పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌తో కలసి ఆయన శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ దివంగత రాజశేఖర రెడ్డి కంటే నాలుగు రెట్లు ఎక్కువగా ముస్లిం సామాజిక వర్గానికి జగన్‌మోహన్ రెడ్డి అండగా ఉన్నారని గుర్తు చేశారు. చంద్రబాబుకి, తెలుగుదేశం పార్టీకి ఇవే చివరి ఎన్నికలు అన్నారు. ఏనాడైనా చంద్రబాబు హామీలను అమలు చేసినట్లు చెప్పగలరా ?అని ప్రశ్నించారు. ఎవరి కాళ్ళు అయినా సరే పట్టుకొని ముఖ్యమంత్రి కావాలన్నదే చంద్రబాబు లక్ష్యం అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఓటమి ఖాయమని, ఆ పార్టీ ఈ ఎన్నికల అనంతరం రద్దవుతుందని లేదా బీజేపీలో కలుస్తుందన్నారు. సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పని చేస్తున్న వ్యక్తి కన్నా లక్ష్మీనారాయణ ఏ పార్టీలో ఎప్పుడు ఉంటాడో తెలియదని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు గుర్తుపెట్టు కోవాలన్నారు. 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఓటర్లందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి నియోజకవర్గంలో తనను, పార్లమెంటులో డాక్టర్ పి.అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించి, తద్వారా జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని ఆయన అభ్యర్థించారు.

**ఎన్డీఏ కూటమి ఓటమే లక్ష్యం....**

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు రద్దు చేస్తున్న ఎన్డీఏ కూటమికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నామని, కూటమి ఓటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కర్నూలు ఎమ్మెల్యే ఎండీ హఫీజ్ ఖాన్ అన్నారు. నియోజకవర్గంలో మంత్రి అంబటి రాంబాబు చేస్తున్న ప్రశాంతమైన పరిపాలనకు అందరూ సహకరించాలన్నారు. ఆయనను మరోసారి గెలిపించాలని కోరారు. సమావేశంలో గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్‌మీరాన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ మౌలాలి, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ నాగుల్‌బాషా, షేక్ జానీ, ఏఎమ్‌సీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జలీల్, పట్టణ అధికార ప్రతినిధి ఎస్‌ఎం యూనస్, గఫూర్ ఉన్నారు.

## మా ఓట్లు అమ్మబోము

**మాచర్ల:** పట్టణంలోని 26వ వార్డులో ఉన్న ముస్లిం నేత గులాం హుస్సేన్ తమ కుటుంబంలోని ఏ ఒక్క ఓటును అమ్మబోమంటూనే ఇంటి ముందు బోర్డు ఏర్పాటు చేశాడు. శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయానికి వెళ్లే రహదారిలో డబ్బులకు తమ ఓటు అమ్మబోము అంటూ ఫ్లెక్సీ కట్టారు. ఇదే విషయాన్ని తన ఇంటి ముందు నిలబడి ఆయన ప్రచారం చేయడం పట్టణ ప్రజల్ని ఆకర్షిస్తోంది.



# పద్మశాలీలకు అండగా వైఎస్ జగన్ ప్రభుత్వం

వైఎస్సార్ సీపీ చేనేత విభాగ కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ వానపల్లి త్రిమూర్తులు

**వన్‌టౌన్(విజయవాడపశ్చిమ):** రాష్ట్రంలోని పద్మశాలి కుటుంబాలకు సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి అండగా నిలిచిందని వైఎస్సార్ సీపీ చేనేత విభాగ కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ వానపల్లి త్రిమూర్తులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పద్మశాలి చేనేత కుటుంబాలకు రెండు ఎమ్మెల్సీలను కేటాయించి గౌరవించారని తెలిపారు. మంగళగిరి సీటును మురుగుడు లావణ్యకు, ఎమ్మిగనూరు సీటును బుట్టా రేణుకకు ఇచ్చారన్నారు. ఆయా వర్గాలకు ఐదేళ్లలో రూ.3,706 కోట్లు ఖర్చు చేశారన్నారు.

**వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలి..**

ఆప్కోకు గత ప్రభుత్వ పాత బకాయిలు రూ.103 కోట్ల సహా మరో రూ.468 కోట్లు ఇప్పటికే చెల్లించారని చెప్పారు. మంగళగిరి, వెంకటగిరి, చీరాలలో చేనేత కస్టర్లు ఏర్పాటుచేసి ఎంతో మంది చేనేత కార్మికులకు జీవనోపాధి కల్పించారన్నారు. ఐదేళ్లలో అడుగడుగునా పద్మశాలీలకు అండగా నిలిచిన వైఎస్ జగన్ ప్రభుత్వానికి అందరూ మద్దతుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

